విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

సోమవారం 14 అక్టోబరు 2024 8 పేజీలు

అమ్మ దర్శనానికి అష్టకష్టాలు !

- ముళ్లపోదల నుంచి ఇంద్రకీలాద్రిపైకి ఎక్కిన భవానీలు
- ఘాట్ రోడ్డు మూసివేయడంతో తోసుకుని పైకి పరుగులు
- దసరా ఏర్పాట్లపై భక్తుల అసహనం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అమ్మ దర్శనానికి భక్తులు అష్టకష్టాలు పడ్డారు. ఎక్కడిక్కడ పోలీసులు అపేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఘాట్ రోడ్డు మూసివేయడంతో ముళ్లపోదల నుంచి ఇంద్రకీలాద్రి కొండెక్కారు. ఒక్కసారిగా ఘాట్ రోడ్డు గేట్ తీయడంతో తోసుకుని పరుగులు తీశారు. దసరా ఏర్పాట్ల పై భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. పండగ రోజు భవానీలు, సాధారణ భక్తులు పొటెత్తారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మరో వైపు భవానీలు ఇంద్రకీలాద్రికి మిగతా 2 లో ...

నాగమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చౌటుపల్లి నాగమ్మ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. వారి కుమార్తె గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు బొంతా జ్యోతికి విజయం చేకూర్చే దానిలో నాగమ్మ కుటుంబం ఎంతో కృషి చేసిందని తెలిపారు. వారి కుటుంబానికి రాష్ట్ర పార్టీ తరపున ముప్పాళ్ళ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రజా నాట్యమండలి కళాకారులు చౌటుపల్లి నాగేశ్వరరావు భార్య చౌటుపల్లి నాగమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా పార్టీ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, చిలకలూరిపేట ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ ఆదివారం మండలంలోని వేలూరులో గ్రామంలో ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. నివాళులర్పించిన వారిలో వినుకొండ నియోజకవర్గం పార్టీ కార్యదర్శి బూదాల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, మహిళా సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెంటాల కుమారి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సీపీఐ సీనియర్ నాయకులు న్యాయవాది రావిపాటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, చిలకలూరిపేట సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నరసరావుపేట ప్రజా నాట్యమండలి నాయకులు షేక్ సైదా, సీపీఐ నాయకులు మూసాబోయిన వెంకటేశ్వర్లు, తన్నీరు వెంకటేశ్వర్లు, సురభి రాజు, మాజీ ఎంపీటీసీ మిగతా 2 లో ...

నేడు మద్యం షాపులు వేలం

కృష్ణా జిల్లాలో 8 కౌంటర్లు ఏర్పాట్లు.. కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఈ నెల 14వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు స్థానిక హిందూ కళాశాల పీజీ సెంటర్, ఎంబీఏ బ్లాక్‌లో జిల్లాలో ఎక్సైజ్ స్టేషన్ల వారీగా 8 కౌంటర్లు ఏర్పాటు చేసి, ఒక్కొక్క కౌంటర్‌కు జిల్లా అధికారిని పరిశీలకులుగా నియమిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మద్యం షాపులకు సోమవారం ఉదయం 8 గంటల నుండి లాటరీ పద్ధతిలో నిర్వహించుటకు ఎక్సైజ్ స్టేషన్ల వారీగా వివిధ శాఖల జిల్లా అధికారులను పరిశీలకులుగా నియమిస్తున్నట్లు ఆదివారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వేలం పాటల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నంబరు 1కు పరిశీలకులుగా జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎం. ఫణి ధూర్జటి, బంటుమిల్లి ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నంబరు 2కు జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, అవనిగడ్డ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్ 3కు జిల్లా పౌర సరఫరాల అధికారి వి.పార్వతి, మొవ్వ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్ 4కు మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ బి. మురళీ కిషోర్, గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్ 5కు మార్కెటింగ్ ఏడి మిగతా 2 లో ...

'సృజనా'త్మకమైన ఆలోచనలు

- రాజశేఖర్‌బాబు ఆదేశాలతో దసరా ఉత్సవాలు విజయవంతం
- అధికారుల సమన్వయం
- ఫ్రెండ్లీ పోలీసింగ్
- కె.ఎస్.రామరావు నిరంతర పర్యవేక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న కనకదుర్గమ్మకు ప్రతి ఏటా నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది విజయవంతగా ముగిశాయి. శనివారం శాస్త్రోక్తం గా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమం వైభవం జరిగింది . ఉత్సవాలలో అమ్మవారి దర్శనం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించింది. గతంలో లోపించిన సమన్వయం...ఈ ఉత్సవాలలో కనిపించలేదు. శాఖల మధ్య సమన్వయమే ఈ ఉత్సవాల విజయవంతానికి ప్రధాన కారణమని చెప్పక తప్పదు .భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం కృతకృత్యులయ్యారు. దశాబ్ద కాలంగా ప్రతి ఏడాది ఏదో ఒక ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తి, భక్తులకు మిగతా 2 లో ...

'హెల్దీ ఇండియా-హ్యాపీ ఇండియా'

- ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వదిలి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి
- ఈ కార్యక్రమ నిర్వహణలో ఏపీ సర్కిల్ ముందంజలో
- 'ఇండియా పోస్ట్ రన్-2024'లో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 'ముఖ్యమంత్రి చంద్రబాబును చూస్తే గర్వంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల ఆయన తీసుకునే శ్రద్ధ యువతకు పోటీపడే ఏకైక వ్యక్తిగా అనిపిస్తుంది. దేశంలో ఎన్నో పోస్ట్ ఆఫీస్‌లు, సర్కిళ్ళు ఉన్నాయి. కానీ ఏపీ సర్కిల్ మాత్రమే ఈ ఇండియా పోస్ట్ రన్-2024 కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉంది. అన్నింటిలో తాము ముందు ఉంటామని పోస్టల్ డిపార్ట్మెంట్ మరోసారి నిరూపించిందని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఇండియా పోస్ట్ రన్-2024 కార్యక్రమాన్ని గుంటూరులోని స్థానిక లాడ్జ్ సెంటర్లో పోస్టల్ శాఖ నిర్వహించింది. ఈ మిగతా 2 లో ...

డబ్బు కోసమే లోకో పైలెట్ హత్య 2 లో..

సీపీఐ సీనియర్ నాయకులు కనకారావుకు నివాళులు 2 లో..

సమాజ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములవ్వాలి 7 లో..

నగర సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ 8 లో..

(మొదటి పేజీ తరువాయి)

నాగమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

బొంతా సుబ్బారావు, బొంతా ధనరాజ్, బొంతా దిలీప్ బొంతా నాగయ్య, ప్రజానాట్యమండలి నాయకులు బొంతా నాగేశ్వరరావు, చిలకలూరిపేట నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, వంజా జయపాల్, మహిళా సమాఖ్య నాయకురాలు బొంతా సుశీల, యడవల్లి పద్మ, పంచాయతీ వార్డు మెంబర్ బొంతా నాగరాజు, ఆలూరి పురుషోత్తం, బొంతా బ్యాంకు శేషయ్య, బొంతా భగత్‌సింగ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, యువజన, మహిళా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ దర్శనానికి అష్టకష్టాలు !

భారీగా చేరుకుంటుండటతో కొండ దిగువ నుంచే భక్తులు కిటకిటలాడుతున్నారు. ఇంద్రకీలాద్రి పై భక్తులు, భవానీల రద్దీ కొనసాగుతోంది. ఈనేపథ్యంలో పోలీసులు చేతులేత్తేశారు. సామాన్య భక్తులతో పాటు భవానీలతో క్యూలైన్లు నిండిపోయాయి. క్యూలైన్లు నిండిపోవడంతో భక్తులను ఘాట్ రోడ్డులోకి వదిలేశారు. దీంతో చిన్న రాజగోపురం వద్దకు ఒక్కసారిగా భక్తులు చొచ్చుకు వచ్చారు. సీతమ్మవారి పాదాల ఘాట్ వద్ద భక్తులను నిలువరించలేకపోతున్నారు. సీతమ్మవారి పాదాల ఘాట్ భవానీలతో నిండిపోయింది. భవానీలు కంట్రోల్ చేసేందుకు పోలీసులు రోప్‌లు ఏర్పాటు చేశారు.

108లో భక్తుల తరలింపు

దసరా శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల పోటెత్తారు. ఈ రద్దీ దృష్ట్యా వాహనాలు కొండపైకి వెళ్లకుండా పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు. వాహనాలు కొండపైకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటుండటంతో 108 వాహన సిబ్బంది కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. దొంగచాటుగా భక్తులను 108 వాహనాల్లో కొండపైకి చేరుస్తున్నారు. అందుగానూ టిక్కెట్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. అనుమానం వచ్చి పోలీసులు వాహనాన్ని ఘాట్ రోడ్డు మొదటిలో తనిఖీ చేయగా ఖంగుతినడం వారి వంతైంది. కొండపైకి భక్తులను తరలివస్తున్న 108 వాహనం డ్రైవర్, సిబ్బందిపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తులను కిందకు దించి వాహనాన్ని వెనక్కి పంపించారు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

నేడు మద్యం షాపులు వేలం

ఎల్. నిత్యానందం, నందివాడ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్ 6కు వయోజన విద్య ఉపసంచాలకులు బేగ్, ఉయ్యూరు ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్ 7కు మెప్మా పిడి వెంకట నారాయణ, గన్నవరం ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్ 8కు జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు షేక్ లను పరిశీలకులుగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ తెలిపారు.

హెల్దీ ఇండియా-హ్యాపీ ఇండియా

కార్యక్రమంలో మహిళలు, పురుషులకు 10కే, 5కే, 3కే రన్‌ను కేటగిరీల వారీగా అధికారులు ఏర్పాటు చేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని ముందుగా ప్రజా సమక్షంలో 'స్పెషల్ పోస్టల్ కవర్' ను ఆవిష్కరించారు. అనంతరం పోస్టల్ రన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లను దక్కించుకున్న విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిట్‌నెస్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, ఇతరులు చూసి స్ఫూర్తి పొందాలని కోరారు. 'నేటి సమాజంలో పిల్లలు, పెద్దలు అందరూ టీవీలు, సెల్ ఫోన్లకు అతుక్కుపోయి రోజులో 4-5 గంటల సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. ఇలాంటి పోస్టల్ రన్ కార్యక్రమాలు జరిగినప్పుడైనా అందరిలోనూ స్ఫూర్తి కలగాలని, జీవితంలో ఎంత బిజీగా ఉన్నా సరే ఆరోగ్యానికి ముఖ్యపాత్ర ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, భాష్యం ప్రవీణ్ కుమార్, జీఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు పాల్గొన్నారు.

'సృజనా'త్మకమైన ఆలోచనలు

కలిగిన అసౌకర్యాలను అధిగమించేందుకు ఈ ఏడాది దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన వినూత్న ఆలోచనలతో పోలీస్ కమిషనర్ ఆదేశాలను అధికారులు సమన్వయంతో అమలు చేసి ఉత్సవాలలో సేవలందించారు. వివిధశాఖలకు చెందిన సిబ్బంది పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ నిరం తరం ఆయా శాఖల అధిపతులతో ప్రతి అంశంలోనూ ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడం ఈ ఉత్సవాలలో ప్రత్యేకంగా చెప్పుకోవల్సిన అంశం. ముఖ్యంగా భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు అంచనా వేసి జగన్మాతను దర్శించుకునేందుకు ఎంత సమయం పడుతుంది, క్యూ లైన్ లో ఎంతసేపు ఉంటారో... అనే ఖచ్చితమైన అంచనాతో అందుకు తగినట్లు వారికి గతంలో కంటే మిన్నగా వాటర్ బాటిల్స్, వేడి పాలు, మజ్జిగ వంటి ద్రవపదార్థాల పంపిణీ చేసి సఫలీకృతమ య్యారు. ఆయా స్వచ్ఛంద సేవకులకు సరైన సమయంలో అవసరమైన ఆదేశాలు అందించడంతో జగన్మాతను దర్శించుకునేందుకు వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తికరమైన దర్శన భాగ్యం పొందేలా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి.

సీపీఐ సీనియర్ నాయకులు కనకారావుకి నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ: సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, ముఠా కార్మిక సంఘం నాయకులు కొరగంజి కనకారావుకి సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు నివాలులర్పించారు. కొరగంజి కనకారావు సంస్మరణ సభ 48వ డివిజన్ కార్యదర్శి కరోతి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ కనకారావు వృత్తి రీత్యా వస్త్రలత ముఠాలో పని చేస్తూ, గత 60 సంవత్సరాలుగా పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. ఆ ప్రాంతంలో కార్పొరేటర్లుగా పనిచేసిన గండు పాండురంగారావు, పొట్లూరి స్వరాజ్యం, శివకోటి నరసింహ చారి, గండు సావిత్రమ్మ, డీవీ రమణబాబు తదితరుల గెలుపుకై కృషిచేసి అనంతరం ప్రజల సమస్యల పరిష్కరించడంలో కార్పొరేటర్ల కు చేదోడువాదోడుగా ఉన్నారని గుర్తు చేశారు. తమ్మిన పోతరాజు స్ఫూర్తితో యువజన సమాఖ్యలో చేరి అనంతరం వస్త్రలత ముఠా కార్మిక సంఘం నాయకుడిగా,48వ డివిజన్‌కు మూడు పర్యాయాలు డివిజన్ పార్టీ కార్యదర్శిగా నగర సమితి సభ్యులుగా చేశారని తెలిపారు. కనకారావు మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు డీవీ రమణబాబు, వస్త్రలత ముఠా కార్మిక సంఘం నాయకులు చీపుర్ల సత్యనారాయణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణారావు, స్థానిక పార్టీ నాయకులు ఎన్వీ రమణ, చీర్ల రామస్వామి ప్రసంగించారు. కనకారావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి కురికాని నీలం నాయుడు స్థానిక పార్టీ నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులకు కొరగంజి కనకారావు కుమారులు కొరగంజి శ్రీనివాస్ రావు తన కుటుంబం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముందుగా కనకరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

డబ్బు కోసమే లోకో పైలెట్ హత్య

నిందితుడి అరెస్ట్ ... రైల్వే డీఎస్పీ వివరాలు వెల్లడి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): రైల్వే లోకో పైలెట్ (షంటర్) డి.ఎబినెజర్ (52)ను డబ్బు కోసమే దారుణంగా హత్య చేసినట్లు రైల్వే డీఎస్పీ రత్నరాజు తెలిపారు. నిందితుడిని తమ సిబ్బంది అతితక్కువ సమయంలోనే ఎంతో చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. రైల్వే ఎస్పీ కార్యాయంలో ఆదివారం లోకో పైలెట్ హత్యకు గల కారణాలు రత్నరాజు వివరించారు. నైజాం గేట్ సమీపంలో ఎఫ్ క్యాబిన్ మధ్య ఈ నెల తొమ్మిదో తేదీ అర్ధరాత్రి రెండు గంటల సమయంలో విధి నిర్వహణలో ఉన్న ఎబినేజర్‌ను గుర్తు తెలియని అగంతకుడు ఇనుప రాడ్డుతో తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే రైలు పట్టాలపై కుప్పకూలిపోయాడు. సహచరులు ఆసుపత్రిలో చేర్పించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రైల్వే పోలీసు సూపరిండెంట్ (ఎస్పీ) రాహుల్ దేవ్ సింగ్, డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బి.తోకల అదేశాలు మేరకు జీఆర్పీ సీఐ జేవీ రమణ కేసు నమోదు చేసి పోలీసులను రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఐదు బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం జల్లెడపట్టారు. కృష్ణా జిల్లా దోసపాడు సమీపంలో ఓ వ్యక్తి అనుమానస్పదంగా ఉన్నాడని సమాచారంలో అందటంతో తమ సిబ్బంది అదుపులోకి తీసుకుని విజయవాడ తీసుకువచ్చారన్నారు. విచారించగా నిందితుడు బీహార్ రాష్ట్రం ముజఫర్పూర్‌లోని దర్భారి గ్రామానికి చెందిన దేవ కుమార్ సాహు(30)గా గుర్తించామన్నారు. కేవలం నగదు కోసమే ఇనుపరాడ్‌తో కొట్టి లోకోపైలెట్‌ను హతమార్చినట్లు నిందితుడు అంగీకరించాడన్నారు. పనుల నిమిత్తం విజయవాడ వచ్చాడని... అయితే చెడు అలవాట్లకు బానిసై డబ్బు చాలక, రాత్రి వేళల్లో ఒంటరిగా కనిపిం చే వారిని బెదిరించి డబ్బులు లాక్కుని పారిపోతాడన్నారు. అదే రోజు నైజాం గేట్ వద్ద ఒక ఆటోడ్రైవర్‌ను డబ్బులు అడిగాడని, తన వద్ద లేవని చెప్పడంతో అతడిని గాయపరిచాడని, కేకలు విని అటుగా వస్తున్న కొంతమంది రావటంతో పారిపోయాడని చెప్పారు. అనంతరం లోకో పైలెట్‌ను డబ్బులు ఇవ్వలేదని హత్య చేశాడని రైల్వే డీఎస్పీ వివరించారు. జీఆర్పీ సీఐ జేవీ రమణ, ఆర్పీఎఫ్ ఎస్ఐ ఎస్ఎస్ రావు, ఈవీఎస్. దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారిగా లావణ్య కుమారి

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ శాఖ అధికారిగా లావణ్య కుమారి నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధికారుల బదిలీల్లో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ పంచాయతీరాజ్ శాఖలో అధికారుల బదిలీలపై ఉత్తర్వులు విడుదల చేశారు. అందులో భాగంగా లావణ్య కుమారి ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి అనేక కీలకమైన విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. అలాగే కొత్త ప్రభుత్వంలో పంచాయతీల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, ఇతర పనులు పెద్ద ఎత్తున జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సమర్థురాలైన లావణ్య కుమారి ఎన్టీఆర్ జిల్లా డీపీవోగా నియమించడంపై అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారిక బాధ్యతలు చేపట్టారు, వారికి డివిజనల్ పంచాయతీ అధికారి ప్రసాద్, ఆఫీస్ సిబ్బంది శ్రీధర్ తదితరులు పాల్గొని స్వాగతం పలికారు.

ప్రశాంతంగా ముగిసిన శక్తి పటాల ఊరేగింపు

కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శక్తి పటాల ఊరేగింపులు ప్రశాంతంగా జరిగాయి. కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ప్రత్యేక పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజా జీవనానికి, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా, భక్తులకు అసౌకర్యం లేకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ శరన్నవరాత్రుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులకు, సిబ్బందిని ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు. నగరంలో మొత్తం 42 శక్తి పటాలు వివిధ దేవాలయాల నుంచి భారీ ఊరేగింపుగా కోనేరు సెంటర్ వరకు వచ్చాయి. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 9 గంటల వరకు ఏకధాటిగా బందోబస్తు నిర్వహించి జిల్లా పోలీసులపై ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఇంత ప్రశాంత వాతావరణంలో బందోబస్తు విజయవంతం కావడానికి తీసుకున్న చర్యల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసాంఘిక శక్తుల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి ప్రత్యేకంగా బాడీ వార్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాలు ఏర్పాటు చేశారు. పాత నేరస్థుల అల్లర్లు, గొడవలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఘర్షణలు జరుగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు.అనుకోని సమయంలో గొడవ జరిగితే కారణమైన వారిని తరలించడానికి క్విక్ రియాక్షన్ టీమ్‌లు, ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారు. శక్తిపటాల ఊరేగింపులో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా వాహనాలు సక్రమంగా నడవడానికి చర్యలు తీసుకొన్నారు.

తాడంకి చంద్రపాల్‌కి ఏఐటీయూసీ నాయకుల సన్మానం

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక ఉత్తమ్ కళ్యాణ మండపంలో టి.చంద్రపాల్ ఉద్యోగ విరమణ పురస్కరించుకొని ఆదివారం అభినందనసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు చంద్రపాల్ ఆయన సతీమణి స్వర్ణలతలను శాలువా కప్పి సన్మానించారు. టి.చంద్రపాల్, హెచ్‌జివి డివిజనల్ ఆఫీస్‌గా మచిలీపట్నం, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో 29 సంవత్సరాలు సుదీర్ఘ సేవలందించి సెప్టెంబర్ 30వ తేదీన ఎల్.ఐ.సి. నుండి ఉద్యోగ విరమణ చేశారు. సుదీర్ఘకాలం మచిలీపట్నం డివిజన్‌కు జాయింట్ సెక్రటరీగా తన అమూల్యమైన సేవలు అందించడమే గాక, ఉద్యోగ విషయంలో ఉన్నతాధికారుల మన్ననలను కూడా పొందిన వ్యక్తిని పలువురు అభివర్ణించారు. అలాగే తన శేష జీవితాన్ని కూడా ఆరోగ్యంతో సంతోషంగా జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, నాయకులు మోదుమూడి నాగరాజు సన్మానించిన వారిలో ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో కోగంటి విష్ణు మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలోని చెవిటికల్లు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ అధ్యక్షులు కోగంటి విష్ణువర్ధన్‌రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం కీసర వద్ద రోడ్డు ప్రమాదంలో విష్ణువర్ధన్ రావు మృతి చెందగా నందిగామ మార్చురీలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-నందిగామ : కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ అధ్యక్షులు కోగంటి విష్ణు ఆదివారం నాడు మధ్యాహ్నం కీసర రహదారిపై ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. నందిగామ ప్రభుత్వాసుపత్రికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేరుకొని కోగంటి విష్ణు మృతదేహాన్ని సందర్శించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పోలీస్ స్టేషన్‌లో దుర్గమ్మ కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా ఎస్ఐ. అర్జున్ కుటుంబసమేతంగా శనివారం దుర్గమ్మఅమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

తిరుపతమ్మ పూజలో ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం పట్టణంలో స్థానిక లక్ష్మీ తిరుపతమ్మ గుడిలో దేవి నవరాత్రులు సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బలవర్ధనరావులు,వీరికి ఆలయ ధర్మకర్త జాస్తి శ్రీధర్ దేవాలయంలోనికి సాదరంగా ఆహ్వానించి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘనంగా సత్కరించారు. సుహాసినిలకు తాంబూలం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. దొ%శీ%తు చిన్న జాస్తి ఫణి, కసరనేని రంగబాబు, మాజీ సర్పంచి గుడపాటి తులసి మోహన్,యంపిటిసి సభ్యులు పడమట రంగారావు, టి ఎస్ ఆర్ కె ప్రసాద్, కాట్రగడ్డ హరుణ గుడపాటి త్రివేది, కుమారి ,దేవినేని సులోచన రాణి, గుడపాటి దుర్గాప్రసాద్, యాలమదల సతీష్, చిమాట శ్రీను, మోర్ల నాగబాబు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిచ్చిన చిట్టినగర్ అమ్మవారు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా శనివారం విజయదశమి సందర్భంగా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందించారు. విజయదశమి సందర్భంగా తెల్లవారు జాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి), గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి నిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దసరా సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, తొత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, కామందుల నరసింహారావు, తమ్మిన సూర్యకుమారి, మజ్జి శ్రీనివాసరావు , గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎస్‌బిఐ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వాంబే కాలనీలో మాతృదేవోభవ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలిన కృష్ణ కిషోర్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ తొలి సేవా కార్యక్రమంగా వృద్ధులకు అన్న వితరణ తో ప్రారంభించామని రాబోయే రోజుల్లో తమ వంతు సహాయ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.వాకర్స్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంత్ కుమార్ మాట్లాడుతూ ఎస్బిఐ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఎస్ సంతోష్ కుమార్.ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ కిషోర్.ఫణీంద్ర కుమార్. చంద్ర శేఖర్. విఠల్ రావు.వాకర్స్ డిప్యూటీ గవర్నర్ ఇమ్మానేని కృష్ణ ప్రసాద్.రీజినల్ కార్యదర్శి కొండాయ గుంట రాము.ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం మున్నలూరు గ్రామంలో కృష్ణా నది నుండి మొగులూరు గ్రామానికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక ట్రాక్టరు ను కంచికచర్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణానది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు కంచికచర్ల ఎస్సై బి.రాజు ఆదివారం తెల్లవారుజాము న అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏపీ 39 డబ్ల్యూ 7276 నెంబరు గల ఇసుక ట్రాక్టర్ను సీజ్ చేశారు. డ్రైవర్ ను అదుపులో తీసుకొని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపి

గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా బి.శ్రీనివాసరావు ఆదివారం బాధ్యతలను చేపట్టారు. సిడిఎంఏ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కమిషనర్ శ్రీనివాస్‌రావుకు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

అవయవ దానంతో నలుగురు జీవితాల్లో వెలుగు నింపాడు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: బాపట్ల మండలం నిజాంపట్నంకు చెందిన చెన్ను శ్రీనివాసరావు బైక్‌పై వెళ్తుండగా ప్రమాదం జరగడంతో తలకు బలమైన గాయాలు తగిలాయి. కుటుంబ సభ్యులు స్థానిక మణిపాల్ హాస్పిటల్ కి తరలించారు. శ్రీనివాసరావును పరిశీలించిన మణిపాల్ హాస్పిటల్ వైద్యులు బ్రెయిన్ డెత్ గా పరిగణించారు. ఈ సమయంలో శ్రీనివాసరావు భార్య విజయలక్ష్మి, కుమారులు సురేష్ సుబ్రహ్మణ్యంలు అవయవదానానికి అంగీకరించారు. ఆంధ్రప్రదేశ్ జీవన్దాన్ చైర్మన్ డాక్టర్ కే రాంబాబు, హాస్పిటల్ క్లస్టర్ హెడ్ డాక్టర్ కంఠిపూడి సుధాకర్ ఆధ్వర్యంలో అవయవదానం నిర్వహించారు. ఈ మేరకు కాలేయాన్ని, రెండు కిడ్నీలని మణిపాల్ హాస్పిటల్స్‌లో అవసరమైన వారికి ట్రాన్స్ ప్లాంటేషన్ చేశారు. కళ్ళని ఎల్వి ప్రసాద్‌ఐ ఇన్‌స్టిట్యూట్‌కి తరలించారు. దాత కుటుంబాన్ని మణిపాల్ హాస్పిటల్ యాజమాన్యం అభినందించారు.

మాజీ ఎంపీపీకి మాతృ వియోగం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండల పరిధిలోని కొత్తపేటకు చెందిన మాజీ ఎంపీపీ తుళ్ళి మిల్లి రూన్సీ లక్ష్మీ తల్లి సరోజిని అనారోగ్యంతో కొంత కాలంగా వైద్య చికిత్సలు పొందుతున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో శనివారం ఉదయం విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ గన్నవరంలోని ఇంటి వద్ద ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబసభ్యులను ఓదార్చారు. టీడీపీ నేత ఆళ్ల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దసరా సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌కు చెందిన దేవదాస్ ఆశాలత వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో సమరు రూ. 60 వేల దుప్పటి, చీర, లుంగీ,టవలు గల నూతన వస్త్రములు కిట్లను 90 మంది పేద కుటుంబాలకు అందించారు. వరద సహాయ కార్యక్రమాలలో భాగంగా స్పందన సేవా సమితి వాంబే కాలనీ ప్రముఖులు, సంఘ సేవకులు ఆర్ఎస్ నాయుడు పర్యవేక్షణలో అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దేవదాస్ ఆశాలత, దేవ్ ఆనంద్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన సేవా సమితి ఫౌండర్ అధ్యక్షులు ఇమ్మానేని కృష్ణ ప్రసాద్ ,స్పందన వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డి.మురళి, లీగల్ అడ్వైజర్, యోగ మాస్టర్ అయిన కళ్యాణం నరసింహమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాటిపూడి రిజర్వాయర్ కు గొర్రిపాటి పేరును కొనసాగించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): తాటిపూడి రిజర్వాయర్ సృష్టికర్త, కొప్పుల వెలమ జాతి ముద్దుబిడ్డ, బిసి కులాల ఉద్యమకర్త, బలహీనవర్గాల ప్రతినిధి, స్వాతంత్ర్య సమరయోధుడు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును తాటిపూడి రిజర్వాయర్ కు గత ప్రభుత్వం పెట్టిందని, వారి పేరును అలాగే కొనసాగించాలని వెలమ సంక్షేమ సంఘం, విజయవాడ అధ్యక్షులు ఘంటా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. వెలమ సంక్షేమ సంఘం, విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గొర్రిపాటి బుచ్చి అప్పారావు 111 జయంతి ఘనంగా జరిగింది. కార్యక్రమంలో సంఘం నగర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిరిపురపు కిరణ్ కుమార్, కోశాధికారి గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ విగ్రహాల నిమజ్జనాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో కనకదుర్గ అమ్మవారి శరన్నవ రాత్రి వేడుకలు ఆదివారం నిర్వహించిన నిమజ్జనాలతో ముగిశాయి. కూచిపూడి హై స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహం, మొవ్వ లో విగ్రహం డప్పుమోతలహోరులో, మైకులు, డి.జె. సౌండ్ సిస్టంల నడుమపురవీధులలో ఆడ మగ తేడా లేకుండా ఊరేగుతూ గులాలు జల్లుకుంటూ ఆనందంతోకేరింతలు కొడుతూ నిమజ్జనాలను కొనసాగించారు. ఈ సందర్భంగాపలు ప్రాంతాలలో జల బిందెల వేడుకలు నిర్వహించారు.

అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-చల్లపల్లి : కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా ఎదుగుతుందనే విశ్వాసం ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. వచ్చే దసరా నాటికి అవనిగడ్డ నియోజకవర్గంలో నూరు శాతం సీసీ రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. చల్లపల్లి మండలం ఆముదార్లంకలో నూరుశాతం సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఉపాధి నిధులు రూ.85.70 లక్షలతో 1500 మీటర్ల పొడవైన 17 సీసీ రోడ్లను గ్రామంలో నిర్మించనున్నారు. గ్రామంలో దాతలు మండవ రమాదేవి, మండవ ఝాన్సీలక్ష్మి, వేములపల్లి రాఘవేంద్రరావు పునర్నిర్మించిన వాటర్ ప్లాంటును బుద్ధప్రసాద్ ప్రారంభించారు. రావిచెట్టు సెంటరులో నూతనంగా అభివృద్ధి చేసిన రచ్చబండను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలకు నిధులు ఇవ్వకపోగా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా తీసుకున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులకుప్పగా మారినప్పటికీ సీఎం చంద్రబాబు వరద బాధితులకు మునుపెన్నడూ లేనివిధంగా కనీవినీ ఎరుగని సహాయం అందించారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాల్లో నూరుశాతం సీసీ రోడ్ల నిర్మాణం, ఇంటింటికీ కుళాయి ఏర్పాటుకు కృషిచేస్తున్నారని తెలిపారు. వరద ప్రభావిత గ్రామాల్లో ప్రభుత్వం నూరుశాతం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. యువ నేత మండలి వెంకట్రామ్, సర్పంచ్లు నడకుదిటి ఆదిలక్ష్మి, పైడిపాముల కృష్ణకుమారి, వైఎస్ఎంపీపీ మోర్ల రాంబాబు, గ్రామపెద్ద వేములపల్లి రాఘవేంద్రరావు, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, టీడీపీ నేతలు మండవ బాలవర్ధిరావు, నాదెళ్ల నరసయ్య, నిడమానూరి దిలీప్కుమార్, ముమ్మనేని నాని, బుజ్జి, మండవ బాబు, ఈవో నాగలక్ష్మి తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో విజయదశమి పూజలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 3వ తేదీ నుంచి కొన సాగుతున్న శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో భాగంగా కూచిపూడి (కృష్ణాజిల్లా) పోలీస్ స్టేషన్లో నిత్యం పూజాది కార్యక్రమాలను అర్చక స్వామి ఆచార్యులు(పెదసనగల్లు)నిర్వహించారు. ఈక్రమంలో శనివారం నిర్వహించిన విజయదశమి వేడుకలలో ఆయుధపూజ నిర్వహించారు. ఎస్సై ఎం. సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఈ వేడుకలలో పాల్గొని ఆయుధ పూజలు చేశారు.

మన కోసం మనం ట్రస్టుకు రూ.2 లక్షల విరాళం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనకు అభివృద్ధి, సుందరీకరణ పనులు చేప డుతున్న మన కోసం మనం ట్రస్టుకు చల్లపల్లి ప్రముఖులు జాస్తి ప్రసాదు లక్ష్మీ రాణి కుమారుడు హేమంత్ దంపతులు రూ.2 లక్షలు విరాళంగా అందచేశారు. ఆదివారం 3261వ రోజు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్న వారు కార్యకర్తలతో కలిసి శ్రమదానం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-పెదపారుపూడి : గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గత రెండు రోజులుగా జరిగిన శిక్షణ తరగతులలో పంచాయతీ పాలనలో మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని ఎంపీడీవోటీ సీతామహాలక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయమై మాస్టర్ ట్రైనర్ గా వ్యవహరిస్తున్న ఈవోపిఆర్డి వంగ శ్రీనివాస్ (వంశీ) మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వీధి దీపాలు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హకల్య, కృష్ణవేణి, విజయ కుమార్, రాజేంద్రప్రసాద్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిమళించిన సినీ స్వర సుమం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి ఆహూతుల మనసులను పరిమళింప చేస్తూ సాగింది. సంఘం అధ్యక్ష, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి బివి వీరభద్రరావు, మాలపాటి వెంకటపతి, డేవిడ్ రాజు తదితర సభ్యుల నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. గాయనీ గాయకులుగా చందన, నవీన, పరమేశ్వరి, డేవిడ్ రాజు, జోషి, ఆదిరాల జయప్రభు, ప్రిన్స్, శ్రీనివాసరావు, డాక్టర్ యు వి రత్నం, పసుపులేటి బాబురావు తదితరులు ఘనా ఘన సుందర, నాగమల్లివో, నీ చేయి నా చేయి, తారలు దిగి వచ్చిన వేళ, మనసు పరిమళించెనే, దిల్ క్యా కరే జబ్ కిసికో, ముద్దబంతి పువ్వులో వంటి ఇత్యాది పాటలను సంగీత సాహిత్య రసానుభూతిని కలిగిస్తూ హృద్యంగా పాడి వినిపించారు.

పరిటాల మసీదు ఎంతో ప్రాముఖ్యత కలది: ఎమ్మెల్యే సౌమ్య



విశాలాంధ్ర- కంచికచర్ల: పరిటాల మహ్మద్ జామియా మసీదు ఎంతో ప్రాముఖ్యత కలిగినదని అందరూ సమిష్టిగా మసీదు పునర్నిర్మాణం ఇంత పెద్ద ఎత్తున చేసుకోవడం అభినందించ దగ్గ విషయమని స్థానిక శాసన తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలోని మహమ్మద్ జామియా మసీదు శిథిలావస్థకు చేరుకొనడంతో మైనారిటీ సోదరులు గ్రామస్తులు సమిష్టిగా పునర్నిర్మాణంగావించారు. నూతనముగా ఏర్పాటు చేసుకున్న మహమ్మద్ జామియా మసీదును ముస్లిం మత పెద్దలు మైనారిటీ సోదర సోదరీమణులు మరియు కూటమి నేతలతో కలసి నూతన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ మహమ్మద్ జామియా మసీదు ఎంతో ప్రాముఖ్యత కలిగిన మసీద్ అని,అందరూ సమిష్టిగా తిరిగి మసీదును ఇంత పెద్ద ఎత్తున నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మత పెద్దలు, తెలుగు దేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిలికాన్ ఆంధ్ర సంజీవిని వైద్యాలయానికి ఫోటోథెరపీ మిషన్

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి లోనే సిలికానాంధ్రసంజీవిని సాయి ఆరోగ్య వైద్యశాలకు పమిడిముక్కల మండలంపెనుమత్స గ్రామానికి చెందిన సంజీవిని వైద్యాలయం సలహా మండలి సభ్యులు యార్లగడ్డ సుభాష్ చంద్రబోస్, వెంకట అన్నపూర్ణ దంపతులు ఫోటో థెరపీ మిషన్ బహూకరించారు. అప్పుడే పుట్టిన పిల్లలకు కామెర్లు వచ్చిన యెడల ఈ ఫోటోగ్రఫీ మిషన్ ద్వారా నియంత్రించడానికి వినియోగిస్తారని ఆస్పత్రి వైద్యనిపుణులు పేర్కొన్నారు. 60 వేల రూపాయలకు పైగా విలువ గలిగిన ఈ మిషన్ హాస్పిటల్ ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్, వైద్యాలయం మెడికల్ డైరెక్టర్ గానున్న చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పరశురామ్ కు అందజేసిన ఈ కార్యక్రమంలోవైద్యాలయం సలహామండలి కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. స్థానిక కనకదుర్గమ్మ దేవాలయం, పుట్టేల మారెమ్మ అమ్మవారి దేవాలయాల్లో తొమ్మిదిరోజుల పాటు ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ అలంకారాల్లో తీర్చిదిద్ది, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విస్సన్నపేట సాంవారి వీధి, శ్రీకృష్ణానగర్, శివాలయం వీధి, కొత్తపేట, పద్మశాలీయుల వీధి, మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పందిళ్లలో అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు చేసి, భక్తులు పూజలు, గ్రామోత్సవాలు(ఊరేగింపులు) చేశారు. తాతకుంట్ల, విస్సన్నపేట తదితర గ్రామాల్లో పెద్దఎత్తున అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

పాడి పంట చల్లంగా చూడమ్మా...దుర్గమ్మా...

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని పలు దేవాలయాలలో మండపాలలో శరన్నవరాత్రులు శ్రీదుర్గా దేవి ని పలు అలంకారాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి శమీ పూజతో నిర్వహించారు. తాడంకి రెడ్డిపాలెం కపిలేశ్వరపురం పమిడిముక్కల అగినపర్రు చోరగుడి పెనుమత్స ఐనంపూడి ఐనపూరు తదితర గ్రామాల్లో ఆలయాల్లో మండపాలలో శ్రీదుర్గాదేవి ని తొమ్మిది రోజులు ఒక్కొక్క అవతారం లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి రోజుకొక నైవేద్యం సమర్పించారు. భక్తులు దుర్గమ్మవారిని పాడి పంటలు బిడ్డలను చల్లగా చూడమని అమ్మవారి కోరుకుంటున్నామని ఆఖరి రోజున శమీ పూజ చేసి అమ్మవారికి ఉద్వాసన చెప్పారు.

లీలా కుమారికి ఎమ్మెల్యే కుమార్‌రాజా నివాళులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి మేనత్త, ఆ పార్టీ సీనియర్ నాయకురాలు అట్లూరి లక్ష్మీ లీలా కుమారి మృతి చెందిన విషయం తెలుసుకున్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి ఆదివారం నివాళు లర్పించారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, నియోజకవర్గ బీసీ విభాగం నాయకుడు దానబోయిన వెంకటనారాయణ, జెడ్పిటిసి మాజీ సభ్యులు చిలక ఆంజనేయులు, నాయకులు కొల్లి రమణ బాబు, మాయల విజయబాబు, చప్పిడి కిషోర్, నాగదేసి కళ్యాణ్ రావు ,దగాని జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వసర్కిల్లో మద్యం దుకాణాలకు 274 దరఖాస్తులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 3 మండలాలకు 11 మద్యం దుకాణాలకు 274 దరఖాస్తులు అందినట్లు స్టేషన్ ఇన్స్పెక్టర్ (సిఐ) బి.వరలరాజు పేర్కొన్నారు. ఈ విధంగా అందజేసినఅప్లికేషన్ ల ద్వారా ప్రభుత్వానికి తిరిగి చెల్లించని సొమ్ము(నాన్ రిఫండబుల్) గా ఒక్కొక్క అప్లికేషన్ కి రెండు లక్షల రూపాయలు చొప్పున 274 దరఖాస్తులకు 5.48కోట్ల రూపాయలు ఆదాయంగా లభించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 14వ తేదీన మచిలీపట్నంలోని హిందూ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే లాటరీలో షాపులు దక్కించుకున్న లైసెన్స్ దారులు సంవత్సరానికి రూ. 55 లక్షల రుసుం చెల్లించాలన్నారు. ఈ దుకాణాలు మొవ్వ మండలంలో నాలుగు 35, 36, 37, 38 నెంబర్లుగలషాపులు, ఘంటసాల మండలంలో మూడు 43, 44, 45 నెంబర్లుగల షాపులు, చల్లపల్లి మండలంలో నాలుగు 39, 40, 41, 42 నెంబర్లు గలషాపులు మంజూరయామరి పేర్కొన్నారు.

వైభవంగా దుర్గమ్మ నిమజ్జనం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు దసరా నవరాత్రి మహోత్సవం ముగించుకొని ఆదివారం శ్రీ దుర్గమ్మ వారి నిమజ్జనా మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా మున్నేరులో నిమర్జన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి బి హెచ్ వి యస్ యస్ కిషోర్ కుమార్ మరియు సహాయ కార్యనిర్వహణాధికార్లు, దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఊరేగింపులో ప్రసాదం అందజేయడం జరిగింది.

సాయిబాబా మందిరంలో 106వ సమాధి ఉత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయదశమి అనంతరం పుణ్యతిథి అయిన ఆదివారం ఏకాదశి పర్వదినాన మధురానగర్‌లో ఉన్న ఓంకార క్షేత్రం శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 106వ సమాధి ఉత్సవం జరిగింది.మధ్యాహ్న హారతి అనంతరం మందిర ప్రధాన అర్చక స్వామి వలివేటి శ్రీనివాసశర్మ, మందిర వ్యవస్థాపకులు పివిఎల్ఎన్ రాజు, సతీమణి, మందిర గౌరవ అధ్యక్షురాలు,మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీ తులసి దంపతులచే షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి 106వ సమాధి ఉత్సవం జరిపారు.ఈ సమాధి ఉత్సవంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని, ఆ ఉత్సవాన్ని తిలకించి, బాబా ఆశీస్సులు తీసుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సమాధి ఉత్సవ కార్యక్రమాలు మందిర కమిటీ అధ్యక్షులు వైవీ శివాజీ,సభ్యులు కాకర్ల శ్రీనివాస్,గుర్రం హేమ శివసుందర్ ప్రసాద్, సీతారామరెడ్డి,రత్నం లక్ష్మీ శ్రీధర్,పాల్గొన్నారు.

నగరంలో మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్యశ్రీ బోర్సే సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నగరంలో మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్యశ్రీ బోర్సే సందడి చేసింది. పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన పవిత్ర యునిక్ సిల్వర్ జ్యువలరీ షోరూమ్ ను భాగ్యశ్రీ బోర్ సే ముఖ్య అతిథిగా విచ్చేసి షోరూమ్ను లాంచనంగా ప్రారంభించారు. షో రూమ్ లో ఏర్పాటుచేసిన వివిధ రకాల సిల్వర్ మోడల్ను పరిశీలించి వాటిని ఎలా తయారు చేస్తారని అంశాలను షోరూమ్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వినూత్న డిజైన్లను ధరించి ఫోటోలకు ఫోజులిచ్చారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెండితో తయారుచేసిన వివిధ రకాల ఆభరణాలు ఆకట్టుకుంటున్నాయన్నారు. బంగారంకు పోటీగా వెండి లో కూడా వివిధ రకాల డిజైన్స్ ఉన్నాయన్నారు. విజయవాడ నగర ప్రజలు పవిత్ర యునిక్ సిల్వర్ జ్యువలరీ షోరూం కు విచ్చేసి ఇక్కడ లభించే వెండి వజ్రాభరణాలను వీక్షించాలని ఆమె కోరారు... అనంతరం షోరూం నిర్వాహకులు కొల్లిపర రాజేష్ మాట్లాడుతూ వెండి ఆభరణాల విక్రయాలలో తమకు ఎంతో అనుభవం ఉందని విజయవాడ నగర ప్రజల అభిరుచులకు అనుగుణంగా పవిత్ర యునిక్ సిల్వర్ జ్యువలరీ షోరూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర ప్రజలు తమ షోరూమ్ కు విచ్చేసి ఇక్కడ లభించే సిల్వర్ జువెలరీ ఆభరణాలను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు సాయి మెహర్, కిషోర్, రఘురామ్ పాల్గొన్నారు.

పేదలకు చేరువలో అధునాతన వైద్య సేవలు

'రవి హాస్పిటల్స్' ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అరవింద్‌బాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: స్థానిక ఏటి అగ్రహారంలో మూడున్నర దశాబ్దాలకు పైగా పేద మధ్యతరగతి వర్గాలకు వైద్య సేవలు అందిస్తున్న రవి హాస్పి టల్స్ నూతన భవనంలో అధునా తన సౌకర్యాలతో ప్రజలకు చేరువ కావటం అభినందనీయమని ఎమ్మె ల్యేలు డాక్టర్ చదలవాడ అర వింద బాబు, కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఏటి అగ్రహారం 3వ లైను మెయిన్ రోడ్డులో రవి హాస్పిటల్స్ సెమీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత చదలవాడ జగ న్నాథం మాస్టర్ శిష్యరికంలో పెరిగిన తమకు వారి కుమారుడైన డాక్టర్ రవీంద్రనాథ్, మనుమడు డాక్టర్ నాగా ర్జున ఇతర వైద్య కుటుంబ సభ్యుల సారధ్యంలో రవి హాస్పిటల్స్ మరిం తగా వైద్య సేవల ద్వారా ప్రజల అభి మానం పొందాలని కోరారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ నాగార్జు నలు మాట్లాడుతూ సాధారణ వైద్య సేవలతో పాటు అధు నాతన ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, సాధారణ వార్డు లు, క్లినికల్ లేబరేటరీ, ఫార్మసీ, ఎమ ర్జెన్సీ సర్వీసుల కోసం అంబులెన్స్ సౌక ర్యాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి శరణ్య, డాక్టర్ కె.వెంకట్ రామ్, డాక్టర్ డి. మీనాక్షి ప్రణవి, రాష్ట్ర గ్రంథాలయ మాజీ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, సీనియర్ వైసీపీ నాయకులు చదలవాడ వేణు, కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, ఆచారి, వైసీపీ నాయకులు మామిడి రాము, మర్రి సత్యనారాయణ, జీకె యాదవ్, తోట మణికంఠ, తుమ్మేటి శ్రీనివాసరావు, తిరుపతిరెడ్డి, పూనూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి: ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ స్ఫూర్తితో దసరా పండుగ సందర్భంగా తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు సహకారంతో తాడేపల్లి అంబే ద్కర్ కాలనీ(యానాదికాలనీలో) ఆదివారం పేదలకు అన్నదానం నిర్వహించారు. ముందుగా కాలనీలోని ఉన్న అమ్మవారికి గుడికి సార పంపించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, అద్దంకి మురళి, ఇట్టా భాస్కర్, కేళి వెంకటేశ్వర్‌రావు, కొర్రపాటి విజయ్‌కుమార్, కె.సాగర్, జి.నాగేశ్వరరావు, అమీర్, దర్శి హరికృష్ణ, వేసుపోగు పృథ్వీరాజు, నక్కా నవీన్ రాజా, శ్రీనివాస్, కరిముల్లా, విమల్, ఫజిల్, అజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల శంకుస్థాపన

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండలంలో నెంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణములకు శంకు స్థాపన చేయుటకు సోమవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు తిక్కిరెడ్డిపాలెం, ప్రత్తిపాడులోని రావిపాటివారిపాలెం, గనికపూడి గ్రామాలలో సిమెంట్ రోడ్లకు శంకు స్థాపన చేయనున్నారు.

యోగాతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-పెదనందిపాడు : యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని స్థానిక రోటరీక్లబ్ అధ్యక్షులు నల్లపనేని శివప్రసాద్ అన్నారు. ప్రముఖ యోగా గురువు బాబారాందేవ్ శిష్యులు,హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో ఇండియన్ పోలీస్ సర్వీస్ వారికి యోగా శిక్షణ ఇస్తున్న కనపర్తి నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక శివాలయం కళ్యాణ మండపం నందు ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణ కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివప్రసాద్ మాట్లాడుతూ నేటి కలుషిత వాతావరణంలో ప్రజలు వ్యాధుల బారినపడి చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తున్న మీదట ప్రతి ఒక్కరు యోగా చేసివ్యాధి నిరోధకశక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నాగూర్, సుభిక్ష సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కొల్లా సీతారామయ్య, మహిళలు పాల్గొన్నారు.

అమ్మవారి విగ్రహాల నిమజ్జనం

విశాలాంధ్ర-రెంటచింతల : ఆశ్వయుజ శుద్ధ దశమిని విజయానికి సంకేతంగా అమ్మవారిని ఆరాధించుకునే విజయదశమి పర్వదినాన్ని శనివారం మండల ప్రజలు వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు సాగిన శరన్నవరాత్రి ఉత్సవాలు దసరా నాడే పూర్ణాహుతి, ఉత్తర పూజతో సంపూర్ణమైనాయి. ఆదివారం అమ్మవారి ఆలయాలు, మండపాలలో ప్రతిష్ఠించిన అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు హారతులు పట్టి ప్రత్యేక పూజలు చేసిన భక్తజనం పురవీధులలో ఊరేగింపులు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాల నిమజ్జనానికి సమీప చెరువులు ,కాలువలు, సత్రశాల సమీప పవిత్ర కృష్ణా నది ఒడికి తరలి వెళ్లి నిమజ్జనం చేశారు. యువత కేరింతలు,బాణాసంచా కాల్పులతో సాగిన ఊరేగింపులో వాసవీ కన్యకా పరమే శ్వరి ఆలయం, రామాలయం, చౌడేశ్వరి ఆలయాల నుంచి మహిళలు నిమజ్జనంలో పాల్గొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకలను ఇంటిల్లిపాది ఆనందోత్సవా లతో, జరుపుకుని భక్తిప్రపత్తులు చాటుకున్నారు.

సాయిబాబాకు ప్రజా సంఘాల నివాళి

విశాలాంధ్ర-నరసరావుపేట : గాంధీ పార్క్ వద్ద ఉదయం 11 గంటలకు ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ కామ్రేడ్ జీఎన్ సాయిబాబాకు ప్రజా సంఘాలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎమ్ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్‌రావు, నల్లపాటి రామారావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కంబాల ఏడు కొండలు, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి రెడ్ బాషా, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిన్న, చైతన్య గ్యాస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు షేక్ సిలార్, పిడియం జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక గాంధీ పార్క్ వద్ద ప్రొఫెసర్ సాయిబాబాకు ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా 90 శాతం వికలాంగు డైనప్పటికీ ప్రజా ఉద్యమాలను ముందుకు నడిపించడంలో, తొణుకు బెణుకు లేకుండా సూటిగా, ధైర్యంగా రాజ్యాన్ని ప్రశ్నించే దాంట్లో ముందు వరుసలో కామ్రేడ్ జీఎన్ సాయిబాబా ఉన్నారన్నారు. దీర్ఘకాలం తప్పుడు కుట్ర కేసులు జైలు జీవితం అనుభవించి, జైలులోనే అనేక జబ్బులతో, మరణపు అంచుల్లోకి వెళ్లి, ఇటీవల ముంబై హైకోర్టు నిర్దోషిగా విడుదల చేసిన, జైలు జీవితంలో ఏర్పడిన తీవ్ర అనారోగ్య సమస్యలు చుట్టూ ముట్టి అమరుడయ్యారని ప్రజా సంఘాల నాయకులు అన్నారు.

స్వామి వార్లను దర్శించుకున్న జడ్జి

విశాలాంధ్ర - నకరికల్లు : మండలంలోని నర్సింగ పాడు గ్రామంలో వేం చేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం నల్గొండ జిల్లా దేవరకొండ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.హరీష్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా జడ్జి హరీష్‌బాబు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. అలాగే ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిజ్జం కృష్ణారెడ్డి జడ్జి హరీష్‌బాబును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచితంగా డీఎస్సీ శిక్షణ

విశాలాంధ్ర-నరసరావుపేట: సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు, రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల, తెగల అభ్యర్థులకు డీఎస్సీ పరీక్ష కొరకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో కూడిన మూడు నెలల పాటు శిక్షణ పొందుటకు ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్సి వెల్ఫేర్, సాధికారిత అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 21 తేదీ లోపు దరఖాస్తులు పంపించాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ. 2.50లక్షల లోపు ఉండాలన్నారు. ఆన్లైన్/ఆఫ్-లైన్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతుందని, కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

షిర్డి సాయిబాబా మహాసమాధి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థాని క కొత్తపేట శ్రీ గణేశ్వర రావు వీధిలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ధ్యాన మందిరంలో బాబా వారి మహా సమాధి సందర్భంగా శనివారం వేకువ జామున ఆలయ పూజారి చైతన్య శర్మ ఆధ్వర్యంలో భక్తులు కాకడ హారతి, పంచామృతాభిషేకాలు, అలంక రణ, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో గావించారు. అనం తరం మహా సమాధిని రంగుల పూలతో అలంకరించి వరుస క్రమంలో బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా ధ్యాన మందిరం నిర్వాహకులు వేపూరి లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ గత 12 సంవత్సరా లుగా షిరిడి సాయిబాబా వారి అన్ని క్రతువులు భక్తిశ్రద్ధ లతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, కొంజేటి మల్లికార్జునరావు, శంకర్, గోపాల్, ప్రమీల, పద్మజ, సునీత, మాలతి వెంకటేశ్వర రావు, సాయి మనీషా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం గార్లపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చెల్లెలు మృతి చెందగా అన్న గాయా లపాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గార్లపాడు నుండి స్వగ్రామమైన 113 తాళ్లూరుకు జొన్నలగడ్డ వంశీ (16) చెల్లెలు కావ్య(13)లు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. మార్గమధ్యంలో ఎదురె దురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొంది. దీంతో క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తర లించగా చెల్లెలు కావ్య మృతి చెందగా వంశీకి మాత్రం గాయాలయ్యాయి. తల్లిదండ్రులు బంధువులు ఆసుపత్రి ప్రాంగణంలో కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ మేరకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాబా సిద్ధిఖీ మృతి ఎన్‌సీపీకి తీరని లోటు

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం)నేత మైనార్టీ, లౌకికవాద నాయకుడు, సీనియర్ పొలిటీషియన్, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ దుండగుల కాల్పుల్లో మరణించడం పార్టీకి తీరని లోటు అని, ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ తెలిపారు. ఈ హత్యను ఖండిస్తున్నామన్నారు. పారదర్శకంగా దర్యాప్తు చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే సిద్ధిఖీ కుటుంబ సభ్యులకు నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ సంతాపం తెలిపారు.

మానసిక సమస్యలు నిర్లక్ష్యం చేయకండి

ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కె.సురేష్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానసిక సమస్యలు ఏ వయస్సు వారికైనా రావచ్చనని, తొలి దశలోనే గుర్తించి వైద్యుని సంప్రదించడం ద్వారా మందులు లేకుండానే అనేక సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించుకోవచ్చునని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, కాటూరి వైద్య కళాశాల సైకియాట్రి విభాగాధిపతి డాక్టర్ కె.సురేష్ కుమార్ అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓలో హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన మానసిక సమస్యల ఉచిత వైద్య సలహా శిబిరం, శాస్త్రీయ అవగాహన సభలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. సభకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజ పరిస్థితులు, జీవన విధానంలో, ఆహారంలో వచ్చిన మార్పులు, వృత్తిపరమైన మానసిక ఒత్తిడి, ఆందోళనలు అనేక మానసిక సమస్యలకు కారణమవుతున్నాయని ఆవే దన వ్యక్తంచేశారు. ఈ సమస్యలు చాలా చిన్నవని, ఇవి మానసిక వ్యాధులు కావన్నారు. కానీ వీటిని నిరోధించక పోతే... వీటివల్ల అనేక ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవ కాశం ఉందన్నారు. మానసిక వ్యాధులతో పాటు బీపీ, షుగ ర్లకు కారణమవుతున్నారన్నారు. వీటి నిరోధంకు మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకోవాలన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలన్నారు. వీటిని తొలి దశలోనే గుర్తించి మానసిక వైద్య నిపుణులను సంప్రదించడం ద్వారా చాలా వరకు తగ్గించుకోవచ్చుని పేర్కొన్నారు. ఎస్‌హెచ్ఓ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ మాట్లాడుతూ ప్రజలు మానసిక సమస్యలను అశ్రద్ధ చేయకుండా తొలి దశలోనే వైద్యుని సంప్రదించడం ద్వారా చాలా అనారోగ్య సమస్యల్ని నిరోధించవచ్చునన్నారు. ప్రజలు ఆరోగ్యంపై కనీస శాస్త్ర అవగాహన ఉన్నప్పుడే ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓ మేనేజర్ పి.నిర్మలరాణి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కె.ఆనందరావు, ఎస్ సాంబశివరావు, ఎం.రామారావు, టి.వి.సాయిరాం, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్వాగత ద్వారానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-వినుకొండ: చరిత్ర ఉన్నంత కాలం తెలుగు జాతి ఎప్పటికీ మరిచిపోలేని పేరు నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు స్మరించుకున్నారు. శనివారం వినుకొండ సురేష్ మహల్ రహదారిలో ఎన్టీఆర్ ఆర్చ్ నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ పేరుతో ఈ స్వాగత ద్వారాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ ఇటీవలే ఆ కారణజన్ముడి శత జయంతి ఉత్సవాలను ఘనంగా చేసుకున్నామని గుర్తు చేసుకు న్నారు. నటుడిగా, ముఖ్యమంత్రిగా, అంతకు మించిన మహనీయుడిగా తెలుగువారి గుండెల్లో అంతగా చెరగని ముద్రవేశారని కొనియాడారు.

కవి కరీముల్లాకు ఘన సత్కారం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణానికి చెందిన ప్రసిద్ధ కవి కరీముల్లాకు ప్రొద్దుటూరులో ఘన సత్కారం జరిగింది. ప్రతిష్ఠాత్మక ఏపిజె అబ్దుల్ కలాం అవార్డు అందజేసి వక్తలు కొనియాడారు. తెలుగు సాహిత్యంలో కరీముల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఆయన సృష్టించిన అబాబీలు కవితా ప్రక్రియ మహోన్నతంగా ఈ తరం కవులకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. తెలుగు భాషకు సరికొత్త సొగసులద్దిన కరీముల్లా కవిత్వం నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక భాషల్లో అనువాదమై ఎంతో పేరు తెచ్చిందని తెలిపారు. మన కాలం జాషువాగా కరీముల్లా ఖ్యాతి నొందటం అందరికీ గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ మహబూబ్ బాషా, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.సిద్దయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారం బాజి, లాల్ వజీర్, వేంపల్లీ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

రాజశ్యామల యాగంతో రాష్ట్రం సుభిక్షం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: శాంతి ఆశ్రమంలో పెద్దఎత్తున నిర్వహించిన రాజశ్యామల యాగంతో వినుకొండ నియోజకవర్గం, రాష్ట్రం సుభిక్షం కానుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. లోకకల్యాణం కోసం ఇలాంటి యజ్ఞయాగాదులు పెద్దఎత్తున నిర్వహించడం అభినందనీయమన్నారు. వినుకొండ, పల్నాడు ప్రాంత ప్రజలకు విజయదశమి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ సమీపంలోని శాంతి ఆశ్రమం వద్ద హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన విజయదశమి వేడుకలు శనివారం ముగిశాయి. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యాగంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ, మక్కెనను హిమాలయ గురూజీ శాలువాలతో ఘనంగా సత్కరించి శ్రీవారి ప్రతిమలు అందజేశారు. రాజశ్యామల యాగం శనివారం మహా పూర్ణాహుతితో పరిసమాప్తమైంది. అనంతరం ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఇవ్వాలని ప్రార్థించామని అన్నారు. వినుకొండ ప్రజలందరినీ రాజశ్యామల అమ్మవారు అనుగ్రహించాలని కోరుకున్నట్లు తెలిపారు. గురూజీ 10 రోజులు మౌనవ్రతం పాటించి చేసిన విశేష పూజలతో వినుకొండ, పల్నాడు, రాష్ట్రంతోపాటు దేశానికి కూడా సుభిక్షమని చెప్పారు. వారి కృపతో సమృద్ధిగా వర్షాలు పడ్డాయని.. ఫలితంగా పంటలు బాగా పండుతాయని, ప్రజలంతా ఆకలి బాధలు లేకుండా సంతోషంగా ఉంటారన్నారు. అందుకే రాజశ్యామలం లాంటి యాగాలు భవిష్యత్తులోనూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామదర్శిని కార్యక్రమా లను కూడా చేపట్టాలనే గురూజీ ఆలోచన ఎంతో మంచిదన్నారు. నవరాత్రుల్లో భాగంగా విశేష పూజలు నిర్వహించిన హిమాలయ గురూజీ, ఆయన శిష్య బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ హిమాలయ గురూజీ వినుకొండ పట్టణానికి వచ్చినప్పటి నుంచి ఇక్కడ కరవు కాటకాలు లేకుండా భూజలాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. బొల్లాపల్లి ప్రాంతంలోనూ ఆ మార్పు కనిపించిందని ప్రజలంతా అనుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆధ్వర్యంలో హిమాలయ గురూజీ ఆశీస్సులతో నియోజకవర్గంలో చేపట్టిన పనులన్నీ పూర్తి కావాలని, బొల్లాపల్లి మండలం నీటి సమస్య తీరడంతో పాటు రామలింగేశ్వర స్వామి గుడి, ఘాట్ రోడ్, మంచినీటి పథకం పూర్తై సత్ఫలితాలు ఇవ్వాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినుకొండ నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్టు సభ్యులు కనుగంట్ల. అనంత కోటేశ్వరరావు, పెండ్యాల. మోహన్ రావు, పెండ్యాల. పుల్లారావు, పెండ్యాల. కాశి, పప్పురావురి. సుధాకర్ ,తాతా. రమేష్, మునిరెడ్డి ,దొగిపర్తి. స్వామి, సత్య, సురేష్, జెట్టి. శ్రీనివాసరావు, ఆనంద్ కుమార్ నాయుడు ,తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అభాగ్యులకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: విధివక్రించిన అభాగ్యులు ఎందరికో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా ఆదుకుంటోందని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అయిదేళ్లుగా తీవ్ర ఒడిదుడుకుల్లో ఉన్న ఆ కార్యక్రమం కూటమి ప్రభుత్వం వచ్చాక అవసరంలో ఉన్న ఎంతోమందికి సాయం అందించగలుగుతోందన్నారు. వైద్య ఖర్చుల కోసం పేద ప్రజలు అప్పులపాలు కాకుండా, కార్పొరేట్ స్థాయి వైద్యం కోసం సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వినుకొండ నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ.7.37 లక్షల విలువైన ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అందజేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాగులవరానికి చెందిన గాదు చిన్న కొండయ్యకు రూ.2.80 లక్షలు, అగ్నిగుండాలకు చెందిన భూక్యా కోటి నాయక్ కు రూ.1,02,619, కారుమంచికి చెందిన రావెళ్ల హనుమాయమ్మకు రూ.81 వేలు, వినుకొండ పట్టణానికి చెందిన పఠాన్ అయూబ్ ఖాన్‌కు రూ.2,74,380 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని, ఆపరేషన్ చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను అందించామన్నారు. గత వైసీపీ పాలనలో సీఎం సహాయ నిధి కింద ఎవరికి సాయం అందేది కాదన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ పేదవాడికి ఈ సాయం అందుతుందన్నారు. ఆపదకాలంలో ఆదుకునే సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జీవీ సూచించారు.

దుకాణంలోకి దూసుకెళ్లిన కారు..

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లి అడ్డ రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై అతి వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి ఓ దుకాణంలోకి దూసుకెళ్లిన ఘటన శనివారం చోటు చేసుకుంది. దాచేపల్లి నుంచి పొందుగల వైపు వెళ్తున్న ఈ కారు ప్రమాదవశాత్తు ఓ దుకాణంలోకి దూసుకెళ్లింది. దాంతో అందులో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

లారీ ఢీకొని గేదె మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని పొందుగల సమీపంలో ప్రధాన రహదారిపై అతి వేగంగా వెళ్తున్న లారీ ఢీకొని ఓ గేదె మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. దీంతో బాధిత రైతు పెద్దారపు నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు తెలిపారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

ఓ.యస్.నెం.77/2023

బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడా
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి - వాది

ఎదిరి

మిట్టా నాగమ్మ మరి ఒకరు - ప్రతివాది

టు:
1వ ప్రతివాది: మిట్టా నాగమ్మ, భర్త వెంకట నరసయ్య, డోర్ నెం.23-1069, విష్ణుకుండి నగర్, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
2వ ప్రతివాది: టి.అనంతరాములు, తండ్రి లక్ష్మయ్య, డోర్ నెం.19-684/1, హనుమాన్ నగర్, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, వినుకొండ బ్రాంచి నందు లోన్ తీసుకొని బాకి కట్టనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారి అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావాసమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా. పై కోర్టునందు **వాయిదా ది. 23-10-2024న** అయి వున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని **ఉ॥ 10-30 ని.లకు** పై కోర్టు నందు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా: 23-10-2024

చాగంటి వీరాంజనేయ చౌదరి,
వాది తరపు న్యాయవాది, వినుకొండ,
సెల్ నెం. 9848021892

కబడ్డీ పోటీ విజేత దాచేపల్లి జట్టు

విశాలాంధ్ర-దాచేపల్లి : ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో దాచేపల్లి బీసీ కాలనీ లోని ప్రాధమిక పాఠ శాల ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో దాచేపల్లి జట్టు ప్రధమ స్థానం లో నిలిచింది. నాలుగు రోజులుగా జరిగిన ఈ పోటీలు శని వారం రాత్రి ముగిశాయి. గామాలపాడు జట్టు ద్వితీయ స్థానం, రెడ్డిగూడెం జట్టు తృతీయ స్థానం, దాచేపల్లి జట్టు నాలుగో స్థానం దక్కించుకున్నాయి. దాంతో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు దాతల సహకారంతో నిర్వా హకులు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నేత ఆంజనేయరాజుతో పాటు ఉపాధ్యాయులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు- వినుకొండ

ఓ.యస్.నెం.78/2022

బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడ
వీరగంధం రమణమ్మ మరియు ఇద్దరు - వాది

ఎదిరి

వీరగంధం మంగమ్మ మరియు నలుగురు - ప్రతివాదులు

టు:
4వ ప్రతివాది: పచ్చవ సుబ్బాయమ్మ, తండ్రి వెంకట్రావు, నల్లపాడు విలేజి, అంకిరెడ్డిపాలెం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో మీపై ఇందలి వాదులు పార్టీషన్ దావా వేసియున్నారు. మీకు దావా సమను అందుటకు కోర్టుద్వారా ఎన్నిసార్లు బత్తాలు కట్టినసూ మీరు తీసుకోనందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము మీకు తెలియజేయునది ఏమనగా ది. **23-10-2024న** వాయిదా అయ్యియున్నది. సదరు వాయిదాకు మీరు స్వయంగాను లేక మీ న్యాయవాది ద్వారాను పై కోర్టునకు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు. లేనియెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానం చేయగలరని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా: 23-10-2024

చాగంటి వీరాంజనేయ చౌదరి,
సయ్యద్ మహమ్మద్ ఖాశిం,
వాది తరపు న్యాయవాదులు, వినుకొండ,
సెల్ నెం. 9848021892, 9030214799

CHANGE OF SURNAME

I, **KUPPULA SRINIVASA RAO (Old Name), S/o. KOPPULA SUBBA RAO,** resident of D.NO. 1-844, Ajay Nagar, Mangalagiri, Guntur Dist., A.P. I have changed my surname as **'KOPPULA'.** My full name henceforth being, **KOPPULA SRINIVASA RAO, S/o. KOPPULA SUBBA RAO,** for all purposes.

పాదయాత్రగా శబరిమలకు..

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఏలూరు జిల్లా చింతలపూడి నుంచి 13 మంది అయ్యప్ప మాల ధారులు శబరిమలకు కాలి నడకన బయలుదేరి ఆదివారం రాత్రి పల్నాడు జిల్లా చిలకలూరి పేటకు చేరుకున్నారు. తాము ఈ నెల 9 వ తేదీ ఉదయం చింతలపూడిలో బయలు దేరి, రోజుకు సుమారుగా 35 కిలోమీటర్ల చొప్పున నడుస్తూ అయిదవ రోజు ఇక్కడకు చేరుకున్నామన్నారు. ఆదివారం రాత్రి బొప్పూడి ఆంజనేయస్వామి గుడిలో నిద్ర చేసి, సోమ వారం ఉదయం తిరిగి నడక కొనసాగిస్తామని, నవంబర్ 14 నాటికి శబరిమలకు చేరుకుంటామని బృందానికి నాయకత్వం వహిస్తున్న దునకా శ్రీనివాసరావు స్వామి చెప్పారు. తాను వ్యక్తిగతంగా శబరిమలకు వెళ్ళడం ఇది 21వ సారి అని, పాదయాత్రగా వెళ్ళడం ఇది ఎనిమిదవసారి అని శ్రీనివాసరావు స్వామి చెప్పారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

ఓ.యస్.నెం.130/2021

బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడా
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి - వాది

ఎదిరి

జడపోలు సుధారాణి మరి ఒకరు - ప్రతివాది

టు:
1వ ప్రతివాది: జడపోలు సుధారాణి, భర్త కాశీరావు, డోర్ నెం.11-5-3, ఐనవోలు గ్రామము, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
2వ ప్రతివాది: చీదెళ్ల శ్రీనివాసరావు, తండ్రి విశ్వేశ్వరరావు, డోర్ నెం. 16-214, ఐనవోలు గ్రామము, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, వినుకొండ బ్రాంచి నందు లోన్ తీసుకొని బాకి కట్టనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారి అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావాసమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా. పై కోర్టునందు **వాయిదా ది. 23-10-2024న** అయి వున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని **ఉ॥ 10-30 ని.లకు** పై కోర్టు నందు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా: 23-10-2024

చాగంటి వీరాంజనేయ చౌదరి,
వాది తరపు న్యాయవాది, వినుకొండ,
సెల్ నెం. 9848021892

ఘనంగా విజయదశమి

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. మంచికల్లుకు చెందిన ధీకొండ వెంకట్రామయ్య సీతారామస్వామి ఆలయానికి సుమారు రూ. 2లక్షల విలువకల్గిన పంచలోహాలతో తయారుచేసిన పల్లకిని విరాళంగా అందించారు. రెంటచింతల, మంచికల్లు, పశర్లపాడు, పాలువాయి, తుమ్మురుకోటలో బతుకమ్మలను ఘనంగా ఊరేగించారు. మహిళలు కోలాటం వేశారు. రెంటచింతల ఏడుమంగళవాగులో, పశర్లపాడు భక్తులు సత్రశాల కృష్ణానదిలో మంచికల్లుగ్రామస్థులు బుగ్గవాగు డ్యాంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఊరేగింపులు, డప్పులతో గ్రామాలు మారుమోగాయి.

వైభవంగా దేవీ శరన్నవరాత్రులు

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రాజరాజేశ్వరి దేవిగా చివరి రోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు బలుసుపాడు పరస ఖమ్మంపాడు లగడపాడు తమ్మవరం కాశిపాడు అబ్బరాజుపాలెం చిన్నమెక్కెన అవధూత అయోధ్య స్వామి 75 త్యాళ్లూరులో ఉదయం విజయదశమి పూజలు, సాయంత్రం శమీపూజ, జలవిహారం తెప్పోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఉత్సవ మూర్తులను సంప్రదాయబద్ధంగా పురవీధుల్లో గ్రామోత్సవం డప్పు వాయిద్యాలతో నిర్వహించారు

మద్యం దుకాణాలకు 241 దరఖాస్తులు

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ గురజాల కార్యాలయం పరిధిలో ఉన్న మద్యం దుకాణాలకు 241 మంది దరఖాస్తు చేసినట్లు సీఐ కొల్లా బుజ్జి బాబు చెప్పారు. దాచేపల్లి నగర పంచాయతీ లోని 4 దుకాణాలకు 78, గ్రామీణ మండలంలోని 2 దుకాణాలకు 37, గురజాల నగర పంచాయతీతో పాటు గ్రామీణ మండలంలో ఉన్న 7 దుకాణాలకు కలిపి 85 దరఖాస్తులు, రెంటచింతల మండలంలోని 2 దుకాణాలకు గాను 41 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే ప్రభుత్వం గడువు పెంచడంతో దరఖాస్తులు ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు.

మద్యం షాపులకు 225 దరఖాస్తులు

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలో మద్యం షాపుల వేలంకు 225 దరఖాస్తులు వచ్చినట్లు మంగళగిరి ఎక్సైజ్ సీఐ వీరాంజనేయులు ఆదివారం తెలిపారు ఈ నెల 14న గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో లాటరీ ద్వారా షాపులు ఎంపిక జరుగుతుందన్నారు. మండలంలో ఇప్పటికే రావెల, బండారుపల్లి, లామ్, తాడికొండలో రెండు మద్యం షాపులు నడుస్తున్నాయి. కొత్త షాపులు మంజూరు అయిన తర్వాత మద్యం షాపులను ఎక్కడైనా పెట్టుకునే వెసులుబాటును ఎక్సైజ్ అధికారులు కల్పిస్తారు. ఐదు మద్యం షాపులకు 225 దరఖాస్తులు రావడం విశేషం.

ఘనంగా అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర-తాడేపల్లి : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాడేపల్లి పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జై దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం రాత్రితో ముగిశాయి. అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. దుర్గ భవాని, ఉత్సవ కమిటీ సభ్యులు మధు, అశోక్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణ, వంశీ, గణేష్, కృష్ణ చైతన్య, నివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుంచి సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ సమాజం పట్ల బాధ్యత కలిగి దేశంపై గౌరవంతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని గుంటూరు 25 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సి.ఎస్.సిద్ధు పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎన్.సి.సి సంయుక్త వార్షిక శిక్షణ శిబిరం ట్రైనింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్.సి.సి. క్యాడేట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్.సి.సి.లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎన్.సి.సి.లో అందించిన క్రమశిక్షణతో రానున్న రోజుల్లో సమాజం పట్ల బాధ్యత కలిగి జీవించాలన్నారు. దేశాన్ని గౌరవిస్తూ సమాజంలోని విభిన్న జాతులు సంస్కృతి సాంప్రదాయాలు గౌరవిస్తూ సమాజాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ శిక్షణ శిబిరంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు వివిధ క్రీడా అంశాలలో కోకో, వాలీబాల్, త్రోబాల్, ఫైరింగ్, టెంట్ పిచ్చింగ్, ఎన్.సి.సి. డ్రిల్ కల్చర్ యాక్టివిటీస్, డాన్సింగ్, సింగింగ్ వంటి అది అంశాల్లో పోటీలు నిర్వహించారు. క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి ఉత్తేజాన్ని కలిగిస్తాయనీ, మనో వేగాన్ని నియంత్రించే శక్తి క్రీడలకు ఉంటుందని అన్నారు. క్రీడలకు దూరంగా ఉండటం వల్ల విద్యార్థులు శారీరక ఆకృతికి కోల్పోతున్నారని అన్నారు. క్రీడలు మానసిక సంతోషం కోసం ఆడాలని సూచించారు. క్రీడలలో విజయం మనలో నూతన ఉత్తేజాన్ని పెంపొందిస్తే ఓటమి మరో అడుగు వేయటానికి నూతన ఆలోచనలు రేకెత్తిస్తుందని, జీవితంలో ఎదురయ్యే అనుకూల ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్రీడలు ఒక మంచి సాధనంగా ఉపయోగపడతాయని అన్నారు. ఇటువంటి క్యాంపులు ఒక మంచి స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించి వ్యసనాలను దూరం చేస్తాయని అన్నారు. అనంతరం క్యాంపులో నిర్వహించిన క్రీడా పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు , డ్రిల్‌లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో 25 ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మ, సుబేదార్ మేజర్ విజయ్ మోహితి, ట్రైనింగ్ సిబ్బంది సుబేదార్ దేవరాజన్, సుబేదార్ సెంథిల్ కుమార్ ఆర్మీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నాటక పోటీలు

విశాలాంధ్ర-తెనాలి : కళల కాణాచి- తెనాలి, వేదగంగోత్రి ఫౌండేషన్- విజయవాడ వారి సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి చతుర్థ పద్యనాటక, సాంఘిక, నాటక, నాటికల పోటీలు శనివారం ముగిసాయి. పోటీలలో హరిలో రంగ హరి సమకాలీన సాంఘిక నాటకం వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించారు. పోలుదాసు శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. కళానికేతన్, వీరన్నపాలెం వారి ఋతువులేని కాలం సాంఘింక నాటకాన్ని వై.బి.చౌదరి దర్శకత్వంలో ప్రదర్శించారు. తదనంతరం పట్టణ రంగ స్థల కళాకారుల సంఘం అధ్యక్షురాలు జయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేశారు. బుఱ్ఱా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కార ప్రధాన మహోత్సవం జరిగింది. కళలకాణాచి-తెనాలి ఉపాధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు అధ్యక్షత వహించగా వేదగంగోత్రి ఫౌండేషన్-విజయవాడ నిర్వాహకులు జి.వి.ఎన్.ఆర్.ఎస్.ఎస్.వరప్రసాద్ ఆనాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుఱ్ఱా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల పౌరాణిక నటులు విజయనగం జిల్లా, మందరాడకు చెందిన యద్ద గోపాలరావుకు అందజేశారు. సాయి మాధవ్ బుఱ్ఱా ప్రముఖ పౌరాణిక నటుడు, దర్శకుడు, విశ్లేషకులు డా. నిభానుపూడి సుబ్బరాజు, పట్టణ రంగస్థల కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.వి. ఆదినారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు గరికిపాటి సుబ్బారావులు పురస్కార సందర్భంగా గోపాలరావును సన్మానించారు. తదనంతరం వీణా అవార్డ్స్ నాటకోత్సవాల బహుమతి ప్రదానం జరిగింది. మాజీ మంత్రివర్యులు తెనాలికి చెందిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కళల కాణాచి- తెనాలి గౌరవ అధ్యక్షులు డా.బాబు ఆర్. వడ్లమూడి ముఖ్యసలహాదారులు మునగాల శ్యాంప్రసాద్, సినీరచయిత యం.వి.శాస్త్రిలు పాల్గొని బహుమతి ప్రదానం చేశారు. యద్దగోపాలరావును పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డా.సాయిమాధవ్ బుఱ్ఱా మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. కార్యనిర్వాహకులందరిని సత్కరించారు. బహుమతి ప్రదానోత్సవంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులందరూ పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న పిల్లి మాణిక్యరావు దంపతులు

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని వైకుంఠపురంలో కొలువై తీరి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు దంపతులు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రెంటచింతల : తన రాజకీయ ప్రస్థానంలో వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి కార్యకర్తకు అండగా ఉండి వారి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం రెంటచింతలకు చెందిన టీడీపీ మహిళా కార్యకర్త సనిగంటి రామకోటమ్మ ఆకస్మిక మృతి చెందడంతో రెంటచింతలకు విచ్చేసిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆమె భౌతికకాయానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్త రామకోటమ్మ మృతి బాధాకరమన్నారు. గడిచిన ఎన్నికల్లో ఆమె, కుమారుడు సిద్దయ్య తన విజయం కోసం ఎంతో శ్రమించారన్నారు. ఆటుపోట్లు ఎదురైనా తట్టుకుని పార్టీ కోసం ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలు టీడీపీ సొంతమని, అలాంటి కార్యకర్తల సంక్షేమం పార్టీ బాధ్యత అన్నారు. రక్తసంబంధం లేకపోయినా కుటుంబ సభ్యుల్లా పార్టీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న కార్యకర్తలు అందరికీ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గంలోని సాగునీటి కాలువల దుస్థితిని, అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకురాగా తక్షణం రూ.12 కోట్లు నిధులు విడుదల చేశారన్నారు. దీంతో నియోజకవర్గంలోని 12 మేజర్, మైనర్ కాలవల మరమ్మత్తు పనులు త్వరలో చేపట్టనున్నట్టు తెలిపారు. పరామర్శలో ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, ఎనిగండ్ల రమేష్, రాయపరెడ్డి, ఇన్నారెడ్డి, రాజ్ కుమార్, మల్లయ్య, దానయ్య, ముని నాయక్ తదితరులున్నారు.

వృద్ధాశ్రమంలో సెమినార్

విశాలాంధ్ర-వినుకొండ: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో మను షులు - మానవత్వం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు భాగవతుల రవికుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రోజురోజుకీ మానవ సంబంధాలు కూచించుకొని పోతున్నాయని, డబ్బే ప్రధానంగా ఉంటుందని ఆవేదన వెలిబుచ్చారు. గుమ్మడి వృద్ధాశ్రమంలో వృద్ధుల ఆలనా పాలన చూస్తుంటే ఇంకా మానవత్వం మిగిలి ఉందని అనిపిస్తుందని అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు మంచి మనసు మానవత్వం కలిగిన గుమ్మడి వెంకటేశ్వర్లును అభినందించారు. అనంతరం విశ్వ సాయి జూనియర్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ, స్టాఫ్ రైటర్ ముప్పాళ్ళ మల్లికార్జునరావు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు భాగవతుల రవికుమార్, ప్రముఖ లాయర్ భావన రామ్మోహన్రావు, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, ప్రముఖ రంగస్థల కళాకారులు బండ్లమూడి సుబ్బారావు ఆశ్రమంలో సేవలు చేస్తున్న మునెమ్మ, సామ్రాజ్యం, కొండలు, బ్రహ్మయ్య, సరస్వతిలను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు.

ముగినసిన దేవీ శరన్నవరాత్రులు

విశాలాంధ్ర-తెనాలి : బోసురోడ్డులో నెలకొన్న శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన దసరా ఉత్సవాలలో భాగంగా చివరి రోజు విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మారీసుపేట, ఐతానగర్, రామలింగేశ్వరపేటలలో అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొమ్మాలపాటికి ఎమ్మెల్యేలు నివాళి

విశాలాంధ్ర-పెదకూర పాడు : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ సోదరుడు కొమ్మాలపాటి శ్రీనివాసరావు మృతిచెందగా విషయం తెలుసుకున్న కొమ్మలపాటి శ్రీధర్ వినుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, భాష్యం ప్రవీణ్, పలువురు టిడిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజవర్గం నుంచి టిడిపి నేతలు శ్రీనివాసరావు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

మున్సిపల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ సునీతను మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య, అక్కులయ్య తదితరులు శనివారం మర్యాదా పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యం మెరుగుపరచటానికి కార్మికులు పూర్తి స్థాయిలో సహకరిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో సోమీబాయి, మస్తానమ్మ, లూథియా, రేణుక, శంకరం, ఏసురత్నం, సునీత, మరియమ్మ, శంకరమ్మ, మేరీ, నాగేంద్రం, మేస్త్రులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలి

విశాలాంధ్ర-మంగళగిరి : భవన నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం సృష్టించిన ఇసుక కొరత ఇప్పటికీ తీరలేదని, దీనివల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇచ్చి భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించి, భవన నిర్మాణ కార్మికు లకు ప్రభుత్వం అండగా ఉండాలని, కార్మిక సంక్షేమ గుర్తింపు కార్డులు లేని కార్మికులను సంక్షేమ గుర్తింపు కార్డులు ఇవ్వాలని తిరుపతయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో షేక్ కరీముల్లా, గోహార్ జానీ, కిషోర్, టీ.క్రీస్తు, చిన్నయ్య, బాలరాజు, ఏసుబాబు, కార్తీక్, నరేంద్ర, సీమోను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు, భోజన ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర- మంగళగిరి : కాజ అమోదిని వీధి బాలల సంరక్షణ కేంద్రంలో మంగ ళగిరికి చెందిన జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సంరక్షణ కేంద్రంలోని బాలికలకు దుప్పట్లు, నిత్యవసర కాస్మొటిక్స్ పంపిణీ చేశారు. అనంతరం బాలకృష్ణ మంగళగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం వద్ద యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెస్సా భవన్ టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు, వాకా మాధవ రావు, అన్నం నాగబాబు, గోసాల రాఘవ, చిమట కోటేశ్వరరావు, జంజనం వెంకట సుబ్బారావు, నందం బాబురావు, ఆకురాతి లక్ష్మణ్, బిట్రా సుబ్రమణ్యం, గుండి నాగరాజు, వెనిగళ్ళ నవీన్, దామర్ల కోటేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నగర సమస్యలు పరిష్కరించాలి..

పెమ్మసానికి సీపీఐ నేతల వినతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరంలోని అనేక సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ నగర బృందం కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంటు సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ని ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి సమస్యల పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలోని కాకుమాను వారి తోటలో గల కార్మిక శాఖ స్థలంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని అలాగే గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు ఎకరాల స్థలంలో జీజీహెచ్ హాస్పిటల్ నిర్మాణం చేపట్టాలని, మిగతా స్థలంలో కార్మిక హాస్పటల్ ఈఎస్ఐ, కార్మిక శాఖ కార్యాలయాలని నిర్మించాలని కోరారు. గత 40సంవత్సరాలుగా గుంటూరు నగరంలో నివసిస్తున్న శారదా కాలనీ ప్రాంత ప్రజల ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని, అలాగే బృందావన్ గార్డెన్స్‌లో గల నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియంను పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవాలని, నగరంలోని వీధివిక్రయదారుల జీవనోపాధి సమస్యలు పరిష్కరించాలని తదితర విషయాలను పెమ్మసాని చంద్రశేఖర్‌కు వివరించారు. ఈ సమస్యలపై ఎంపీ స్పందిస్తూ త్వరితగతిన సమస్యల పరిష్కారమయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చల్లా మరియదాసు, నగర నాయకులు ఆకీటి రామచంద్రుడు, ధూపాటి రత్నం, ఎం.కేశవ, ఎస్‌కే జమీల్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో పంచాయతీలు దివాలా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ విధ్వంస పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం అయ్యాయని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ విమర్శించారు. ఈ మేరకు ఆదివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డేగల ప్రభాకర్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళలో గ్రామ సీమలన్నీ ఎడారిని తలపించాయని ఆవేదన వ్యక్తంచేశారు. కనీస అవసరాలకు నోచుకోక, గెలిచిన సర్పంచులు అభివృద్ధి చేయలేక, అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్పష్టంచేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా విద్యుత్తు బిల్లుల సాకుతో పక్కదారి పట్టించారని, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను వైసీపీ ప్రభుత్వం మింగేసిందన్నారు. చెత్తను తొలగించేందుకు నిధులు లేక అలానే వదిలేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని విరుచుకుపడ్డారు. సర్పంచ్‌ల నిధులను జగన్‌రెడ్డి లాగేసుకున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో పంచాయతీలు దివాళా తీశాయని, రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 14వ తేదీ నుంచి 13,324 గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కనీస అవసరాలైన రోడ్లు, మురుగు కాలువలు, తాగునీరు వంటి సమస్యల పరిష్కారం కానున్నాయని చెప్పారు. మౌలిక వసతులు కల్పించటంతో పల్లెల రూపురేఖలు మారనున్నాయని ఆయన పేర్కొన్నారు.

నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రయాణికుల సౌకర్యార్థం నరసరావుపేట ఆర్టీసీ డిపో నుంచి మరిన్ని కొత్త బస్సు సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం రెండు నూతన బస్సులను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని కొత్త భక్తులు తీసుకొస్తామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు.. ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ శరీర, అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ యశస్వి రమణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ శరీర, అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ యశస్వి రమణ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గుంటూరు జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపకురాలు, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ (స్పెక్ట్) చైర్‌పర్సన్ గూడూరు సీతా మహాలక్ష్మి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యశస్వి రమణకు ఆమె హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ యశస్వి రమణ గుంటూరులో అర్థోపెడిక్ సర్జన్‌గా ఎంతో సుప్రసిద్ధులు అని కొనియాడారు. అదేవిధంగా 'వాక్ ఫౌండేషన్' ద్వారా సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్న సేవాతత్పరులు అని కొనియాడారు. అలాగే సాహిత్య రంగంలో గొప్ప కవిగా, రచయితగా తనదైన ముద్ర వేసుకున్నారని, యుక్త వయసులో విశాఖలో గల ఆంధ్రా మెడికల్ కళాశాల (ఏఎంసీ)లో మెడికోగా ఉన్నప్పుడు తన స్నేహితురాలు కీర్తి శేషులు కుమారి రాగతి పండరితో కలిసి కార్టూన్స్ వేసిన గొప్ప సృజనశీలి అని ప్రశంసించారు. ఇంతటి బహుముఖ ప్రజ్ఞా శాలిని గౌరవిస్తూ ఇప్పటి వరకు అనేక సేవా సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసిన విశిష్ట పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. అందులో మన సావిత్రి బాయి ఫూలే ఎడ్యుకేషనల్-చారిటబుల్ ట్రస్ట్ అందించిన విశిష్ట సేవా పుర స్కారం ఒకటి కావటం ఎంతో సంతోషంగా, గర్వకారణంగా ఉందన్నారు. గత 15 ఏళ్లుగా గుంటూరు జిల్లా శరీర, అవయవ దాతల సంఘ అధ్యక్షులుగా ఎనలేని సేవలు అందించిన డాక్టర్ యశస్వి నేటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు అఖిల భారత శరీర, అవయవ దాతల సంఘం వ్యవస్థాపకురాలు, స్పెక్ట్ చైర్‌పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. రమణ నాయకత్వంలో రాష్ట్రంలో శరీర, అవయవ దానం ఉద్యమం మరింత ముందుకు వెళుతుందన్న ఆశాభావం ఆమె వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సోదర భావంతో మెలగాలి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : పండు గ ఏదైనా ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెల గాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) ఉమెన్స్ వింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ షమ సుల్తానా పేర్కొ న్నారు. విజయదశమి పండుగ సందర్భంగా గుంటూ రులోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఎంహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలతో కలిసి సుమారు 2వేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనమంతా భారతీయు లమని చాటారు. అలాగే హిందూ ముస్లి భాయీ భాయీ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని సోదర భావంతో మెలగా లని సూచించారు. ఈ కార్యక్రమంలో హోప్‌విన్ హాస్పి టల్స్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, సిబ్బంది, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సుదర్శని కంటి హాస్పిటల్' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అరండల్‌పేట 15వ లైను మొదటి అడ్డరోడ్డులో సుదర్శని హాస్పిటల్ చైర్మన్ అండ్ చీఫ్ సర్జన్ డాక్టర్ గణేషుని రాజేష్, హాస్పిటల్ డైరెక్టర్, రెటీనా అండ్ లేజర్ స్పెషలిస్ట్ డాక్టర్ దుర్గా చైతన్యల ఆధ్వర్యంలో నూతనంగా ఆధునిక హంగులతో నిర్మించిన 'సుదర్శని కంటి హాస్పిటల్(పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆప్తమాలజీ)ను మధురై అరవింద్ ఐ కేర్ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ పి.విజయలక్ష్మి ఆదివారం ఉదయం వైభవంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా మధురై అరవింద్ ఐ కేర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసన్ రోబోటిక్ ప్రెసిషన్ లేజర్ క్యాటరాక్ట్ సర్జరీ విభాగాన్ని ప్రారంబించారు. అనంతరం పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు విచ్చేసి సుదర్శనీ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాజేష్ గణేషుని, డైరెక్టర్ డాక్టర్ దుర్గా చైతన్యలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.అపర్ణ, డాక్టర్ ఎంఎ ధన్య, డాక్టర్ స్వరూప, డాక్టర్ హారిక, డాక్టర్ సతీష్, హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఖాసీం, మేనేజర్ ఎ.ప్రశాంత్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రోడ్ల పండగ

విశాలాంధ్ర-పెదకూరపాడు : కూటమి ప్రభుత్వం రోడ్ల పండగలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటలకు పెదకూరపాడులో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల అంబేడ్కర్ విగ్రహం నుండి సంగం డైరీ పాలకేంద్రం వరకు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు శంకు స్థాపన, భూమి పూజ చేస్తారని మండల టీడీపీ అధ్యక్షులు అత్తిమళ్ళ రమేష్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.